జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :124 పేజీలు 8 వెల : 5 బుధవారం 11 ఫిబ్రవరి 2026









2లో..

## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన





# అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ

### నిధుల విడుదల కోసం నిర్మలా సీతారమన్‌తో భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెబ్జడెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు.

సీఎం వెంట ?

రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.



2లో..

## నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష

14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి



2లో..

## మరో ఇద్దరు చిన్నారుకలు పవన్ అండ

వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన



2లో..

## తప్పుడు గణాంకాలతో హైప్ క్రియేషన్

గణాంకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే యత్నం

వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదు

ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరును ఎండగట్టిన జగన్



2లో..

## వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



2లో..

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...

సొమ్ములు మావి... గొప్పలు మీవా.?

ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు

అది తెలంగాణ ప్రజల సొమ్ము

తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...

కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

**28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు.ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు.**



చోద్యం చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది

మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్: కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టా రాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నదని హరీష్ రావు ప్రశ్నించారు. వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని

మిగతా 2లో

ఉదయం

# తప్పుడు గణాంకాలతో హైప్ క్రియేషన్

అమరావతి: హైప్ ఎక్కువ.. పనితీరు తక్కువ అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు

గుప్పించారు. ప్రభుత్వానికి హైప్ తప్ప పనితీరు లేదని ఆరోపిస్తూ, ఆర్థిక గణాంకాల పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని ఎక్స్ వేదికగా గణాంకాలు బయటపెట్టారు.. చంద్రబాబు విజన్ గురించి పెద్దగా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉందని చెబుతూ, కృత్రిమ గణాంకాలతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న భ్రమను ప్రభుత్వం సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75 శాతంగా, జాతీయ వృద్ధి 9.8 శాతంగా ఉందని ప్రకటించిందని జగన్ గుర్తు చేశారు. అలాగే 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75 శాతం, జాతీయ వృద్ధి 8 శాతం మాత్రమేనని అంచనా వేస్తోందని తెలిపారు. 2023-24, 2024-25 రెండేళ్ల కాలానికి కలిపి రాష్ట్ర జిఎస్‌డి సిఎడిఆర్ 11.09 శాతమని ప్రభుత్వం చెబుతోందని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్న ప్రచారం జరుగుతోందని అన్నారు. అయితే ఈ గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావని, పూర్తిగా చంద్రబాబు కార్యాలయం తయారు చేసినవేనని జగన్ ఆరోపించారు. నిజంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి అంతగా ఉంటే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాలు కూడా పెరగాలని స్పష్టం చేశారు.

అంఉ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో రాష్ట్ర పన్ను ఆదాయాల వృద్ధి అంఉఖీ కేవలం 1.97 శాతం మాత్రమేనని జగన్ తెలిపారు. 11.09 శాతం ఉ÷ూాఆఖ వృద్ధి చూపుతూ, పన్ను ఆదాయాలు కేవలం 1.97 శాతం మాత్రమే పెరగడం ఆర్థిక నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఇది కృత్రిమ గణాంకాల వల్లే సాధ్యమని విమర్శించారు జగన్.. ఈ ఆర్థిక సంవత్సరపు తొలి 9 నెలల గణాంకాలను అంఉ 23 రాష్ట్రాలకు విడుదల చేయగా, పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. అంటే కింద నుంచి రెండో స్థానంలో ఉందని వివరించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64 శాతం పెరిగితే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 1.97 శాతం మాత్రమే పెరిగాయని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ఆర్థిక పనితీరు కేంద్రాన్ని మించిందని ప్ర

భుత్వం చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని వైఎస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్న అంశాలు ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపు, తప్పుడు ప్రచారం మాత్రమేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక



హైదరాబాద్: కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం÷-ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, ం

కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్‌లు ఇక మానుకోని, ఫెదరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్

భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

## నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక, ఈ నెల 14వ తేదీన 2026-27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా



భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు,

హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



న్యూఢిల్లీ: వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## మరో ఇద్దరు చిన్నారుకలు పవన్ అండ



**వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత



న్యూఢిల్లీ: మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

# ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన



హైదరాబాద్: ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్నఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. ఃూష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వండి



న్యూఢిలీ: దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల అందించే ప్రోత్సాహకాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని కోరారు. 2024-25లో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నామని.. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లలో సేంద్రియ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారుతోందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి అన్నారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందు కోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశుపోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని తెలిపారు.

## బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్



న్యూఢిల్లీ:బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# నడకదారిలో శ్రీశైలం వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



ఉదయంన్యూస్ (శ్రీశైలం ప్రతినిధి )

మార్చి 10వ తేదీన శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు.భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు

# చికిత్స పొందుతూ పెండేకల్లు వీఆర్వో మృతి



బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి

బేతంచెర్ల మండలపరిధిలోని ఎం.పెండెకల్ గ్రామ విఆర్వో వెంకట రామయ్య కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.గత శనివారం ఎం.పెండెకల్ గ్రామంలో విధులు ముగించుకొని తిరిగి బేతంచెర్లకు తిరిగి వస్తుండడంతోముద్దవరం కనుమ వద్ద ప్రమాదవశాత్తు క్రిందపడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం బేతంచెర్లకు తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు.

# దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ




ఉదయంన్యూస్ ( శ్రీశైలం ప్రతినిధి)



ఫిబ్రవరి 10వ తేదీన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ రోజు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ వారు శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ బి.రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి వి.కె..సీనా నాయక్ ఈ పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమములో ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, పలువురు అర్చక స్వాములు, వేదపండితులు, అధికారులు, సిబ్బంది ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కార్యనిర్వహణాధికారి అర్చకస్వాములు, వేదపండితులు, ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు దుర్గామల్లేశ్వర దేవస్థానం సిబ్బందికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాల సమర్పణ సంకల్పం పఠించబడింది. అనంతరం నూతన వస్త్రాలకు పూజాదికాలు జరిపించబడ్డాయి. ఆ తరువాత మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు ఫలపుష్పాలు, అమ్మవారికి పసుపు, కుంకుమలు గాజులు, సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరుపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

# చిన్నయ్య స్వామి చెంచుల ఆధార్ విషయంపై స్పందించిన ఎంపీడీవో భాగ్యలక్ష్మి.

ఉదయంన్యూస్ రుద్రవరం



రుద్రవరం మండలం కోటకొండ గ్రామపంచాయతీ చిన్నయ్య స్వామి చెంచుగూడెం లో 40 మందికి ఆధార్ కార్డు లేక ప్రభుత్వ పథకాలలో భాగంగా పౌల్ట్రీ ఫాం ద్వారా మేలు రకం జాతి కోళ్లను అందజేయాలని చెంచుగూడెంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ సర్వే చేయగా ఆధార్ లేకఇబ్బందులు పడుతున్నారన్న వార్త గత5 రోజుల క్రితంపత్రికలలో వచ్చిన వార్తకు స్పందించిన రుద్రవరం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మంగళవారం ఆమెఆధ్వర్యంలో చెంచుగూడెంలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటకొండ గ్రామ పంచాయతీ చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో ఆధార్ కార్డు లేని వారికి, ఫోన్ నెంబర్ ఆధార్ కు లింకు కాని వారికి పిలిపించి ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్యాంపును గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ కార్డు ఏర్పాటు చేసినందుకు చెంచు నాగమ్మ ఎంపీడీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, ఏ హెచ్ ఏ బాలు నాయక్,డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర నాయక్, మహిళా పోలీస్ త్రివేణి, ఏఎన్ఎం నాగేశ్వరమ్మ, అంగన్వాడీ

# నడకదారిలో శ్రీశైలం వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి






శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 10 :-ఉదయంన్యూస్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు.భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహాశివ రాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన

## శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు

శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 10 :-ఉదయంన్యూస్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (ఙఖీవీణలు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు

జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు.మహాశివరాత్రి పర్వదినాన భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అదనంగా చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.డీఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# నిర్దేశించిన గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి.

కర్నూలు, ఫిబ్రవరి 10:- ఉదయంన్యూస్

హౌసింగ్ లే ఔట్ లో చేపడుతున్న గృహ నిర్మాణాలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హౌసింగ్ ఇంజినీర్ లను ఆదేశించారు.మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని హౌసింగ్ లేఔట్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దకడుబూరు మండల కేంద్రంలోని హౌసింగ్ లే ఔట్ లో ఆప్షన్--3 కింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచడంతో పాటు పనుల్లో నాణ్యతను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేస్తేనే ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో పురోగతి వస్తుంది కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి,

తహసీల్దార్ గీత ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలంటే....డబ్బునోళ్ల దందా !

ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థలదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లేటెం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# జనాలగూడెం బాధితులకు నిత్యవసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేసిన పి.వి.రావు మాల మహానాడు కమిటీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ డి.వెంకటేష్

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



కొత్తపల్లి:- కొత్తపల్లి మండలంలోని, జానాల గూడెంలో గత నెలలో అగ్రవర్ణాల కుట్రలో భాగంగా దళితులను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది. వారి కుటుంబాల బాధితులకు అండగా పి.వి.రావు మాల మహానాడు కమిటీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ డి.వెంకటేష్, తదితర నాయకులు పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడమే కాకుండా, న్యాయపరంగా బాధితులకు అండగా ఉంటామని మాల మహానాడు నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.

అనంతరం జనాల గూడెం బాధితులకు కొంతమంది దాతల సహకారంతో నిత్యవసర వస్తువులు, కూరగాయలు మాల మహానాడు నాయకులతో కలిసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపాములపాడు మండలం నుండి మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.చిన్న అంకన్న, సమాజ సేవకుడు కలబండి.నాగరాజు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, మిత్తూరు మండలం నాయకులు దేవ, నాగరాజు, జూపాడుబంగ్లా మండలం నాయకులు మాధవరం రంగస్వామి, పి.రంగయ్య, కొత్తపల్లి మండలం నాయకులు మల్రెడ్డి రవికుమార్, మధు, అరే రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది

**పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడి**

**ప్రజాస్వామ్య విలువలు, ప్రజా అవగాహనను కాపాడటంలో మీడియా కీలక పాత్ర**

**మొదటి కమిటీ సమావేశంలో 414 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఆమోదం**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 10 :**




ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం సమాజంలో అవగాహనను వ్యాప్తి చేయడమే కాకుండా, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరగా చేరేలా చూస్తుందని ఆమె అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి పరమైన గౌరవాన్ని కాపాడటానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె నొక్కి చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన పల్నాడు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా సమాచార, ప్రజా సంబంధాల అధికారి దీప్తి మీడియా అక్రిడిటేషన్ నియమాలు-2025కి సంబంధించిన అజెండా అంశాలు, కీలక అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడం ద్వారా, సమాజాన్ని సరైన దిశలో నడిపించడం ద్వారా, అభివృద్ధి కార్యకలాపాలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంలో మీడియా అమూల్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. తప్పుడు సమాచారానికి అవకాశం ఇవ్వకుండా వాస్తవాల ఆధారంగా బాధ్యతాయుతమైన వార్తలను ప్రచురించడం ద్వారా సమాజానికి తోడ్పడాలని ఆమె జర్నలిస్టులకు సూచించారు. తరువాత ప్రింట్ మీడియా, నెల వారీ ప్రచురణలు, మ్యాగజైన్‌లు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ టీవీ, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా ప్రసారం అయ్యే ఛానెళ్లలో పని చేస్తున్న జిల్లాలోని అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కమిటీ ప్రతిపాదించింది. మొదటి కమిటీ సమావేశంలో మొత్తం 414 అక్రిడిటేషన్లకు ఆమోదం లభించింది.

# నాణ్యమైన భోజనం వడ్డించండి

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు...

నాణ్యమైన భోజనం విద్యార్థినీలకు అందించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు కోరారు

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలోని ఉన్న కస్తూర్బా గాంధీ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సంతృప్తి చెందుతూ ఈ సందర్భంగా లింగాల నాగరాజు మాట్లాడుతూ స్కూల్ నందు దాదాపుగా 260 మంది బాలికలు చదువుతున్నారని వీరికి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆయన అన్నారు.అదే మాదిరిగా వంట రూమును శుభ్రంగా ఉంచుకోవాలని వంట మనుషులు బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి లోపం లేకుండా భోజనం గాని తాజా కూరగాయలతో కూరలు ఉండాలని అజాగ్రత్త చేస్తే సహించే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు ప్రభుత్వం మంచి ఉద్దేశంతో సన్నబియాన్నే సరఫరా చేస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదవాలని స్కూలుకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు భోజన విషయంలో ఎలాంటి లోపాలు జరిగినా జిల్లా కలెక్టర్ గారికి స్థానిక గౌరవ శాసనసభ్యులు గిత్త జయ సూర్య సారు గారికి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు

# 15 నుండి బోడబండ పుణ్యక్షేత్రం లో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం... ధర్మకర్త అప్పా వేణు గోపాల్ రాయల్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురుస్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త అప్పా వేణుగోపాల్ రాయల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ తేదీ ఆదివారము ఉదయం అప్పా చంద్రశేఖర్ ఇంటి నుండి స్వామి వారి ఆభరణములు శ్రీ పక్కీరప్ప స్వామి దేవస్థానమునకు చేరుతాయని, అనంతరం అప్పా వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు.ఆదివారము సాయంత్రం శ్రీ బోడబండ పక్కిరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి ఉత్సవమూర్తులు అప్పా సంజీవులు, అప్పా సురేష్,అప్పా రవి,అప్పా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యమున అప్పా వెంకటరాముని ఇంటి నుండి ఊరేగింపు జరిగినపిమ్మట బోడబండ దేవస్థానంకు చేరుతాయని తెలియజేశారు.16వ తేదీ సోమవారము ఉదయం 8 గంలకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యంలో గంగాస్నానం నిర్వహిస్తారని,అనంతరం 11గంల నుండి పెరవలి గ్రామము గవ్వల గురునాథము,మొగలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములుచే అన్నదాన కార్యక్రమము జరుగునని,సోమవారం సాయంత్రం 5 గంలకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి శ్రీ ఆంజనేయులు తాత గార్ల రథోత్సవము అప్పా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతుందని వారు తెలియజేశారు.18వ తేదీ బుధవారం స్వామి వారి హుండి అప్పా వేణు (ధర్మకర్త),అప్పా నారాయణ స్వామి, అప్పా సత్యన్న,అప్పా వెంకటరాముడు, అప్పా వెంకటేశ్,అప్పా సురేష్ ల ఆధ్వర్యంలో లెక్కించబడునని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు.మహా శివరాత్రి వేడుకలకు భక్తాదులందరు విచ్చేసి శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు. 15వ తేదీ ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త అప్పా వేణు రాయల్ తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు నేడు నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు.

చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రోజున ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మ గురుడు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ టు పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు నిత్యం సమస్యలతో సతమాతమవుతున్నారని కాబట్టి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందుతున్నారని వారు తెలిపారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్ష కార్యదర్శులు ఎల్లప్ప, శివకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పని చేస్తూ మరణించి కార్మికుల కుటుంబ సభ్యులు మధ్యకాలంలో విధులకు చేరిన 13 మంది కార్మికులకు ఇప్పటివరకు వారికి జీతాలు ఇవ్వలేదని తక్షణమే ఆప్కాస్ లో ఆన్లైన్ చేసి వాళ్ళకి జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారు.

అదేవిధంగా ప్రతి సంవత్సరం జాతర కు కార్మికులకు బట్టలు ఇచ్చే ఆనవాయితీ ఉందని కానీ ఈ సంవత్సరం కార్మికులకు బట్టలు ఇవ్వకపోవడం దారుణమని తక్షణమే కార్మికులకు బట్టలు ఇవ్వాలని వారు కోరారు.

ఇంటింటికి తిరిగి చెత్తను సమీకరించే తోపుడుబండ్లకు చక్రాలు అరిగిపోయిన కార్మికుల ఇబ్బంది పడుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని కాబట్టి తక్షణమే తోపుడుబండ్లకు కొత్త చక్రాలను ఏర్పాటు చేసి, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,అదేవిధంగా కార్మికులకు జాయినింగ్ లెటర్, ప్లే సిప్ లు ఇవ్వాలని, కార్మికులకు పెండింగ్ లో ఉన్న కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు ఇచ్చి కార్మికుల ఆదుకోవాలని లేనిపక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భీమన్న గౌడ్, విక్రమ్, యోహాన, ఆదం,రాజారాం, మధు,రంగన్న,రాజు,మధు, మహబూబ్ బాషా, ఆగారమ్మ సుమాంజలి లక్ష్మీ, నసీమా తదితరులు పాల్గొన్నారు

# బద్వేలు అర్బన్ సీఐగా రామకృష్ణ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు అర్బన్ సీఐగా బి రామకృష్ణ నియమిం పడ్డారు ఈయన అన్నమయ్య జిల్లాలో విఆర్లో ఉంటూ బదిలీపై బద్వేల్ అర్బన్ కు వస్తున్నారు కాగా ఇక్కడ పనిచేస్తున్న సీఐ లింగప్ప రాజంపేట నియోజకవర్గం మున్నూరు సీఐగా బదిలీ అయ్యారుబద్వేలు అర్బన్ సీఐ గా దీ. రామకృష్ణ.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**హోళగుంద ఉదయం న్యూస్ మంగళవారం**

12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 12 న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ మల్లేష్ పంచాయితీ సెక్రెటరి రాజశేఖర్ గౌడ్ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.రైతు సీఐటీయూ మండల కార్యదర్శిలు వెంకటేష్ నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కార్మికులు కర్షకులు ప్రభుత్వ రంగాలలోపనిచేసే ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు మరియుమానసికంగా అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వాతంత్రం కంటే ముందు బ్రిటిష్ పాలన నుండి కార్మికులు కర్షకులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను హక్కులను కేంద్రప్రభుత్వం తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులు పారిశ్రామిక వ్యక్తులకు ప్రయోజనం కలిగే విధంగా చట్టాలనుఏ మార్పు చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న చట్టాలను కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని రాంజీ పథకాన్ని రద్దు చేయాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వరంగాలలో పనిచేసే కార్మికు లందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేయకుండా రక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులు కర్షకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు మార్కెట్ యార్డ్ నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగాఅంబేద్కర్ సర్కిల్ వరకు, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు), బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల సమన్వయంతో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని "బైక్ ర్యాలీ" నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ... "జాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక " ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామాజిక న్యాయ ఉద్యమ సంఘాలు, దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికులే పునాది అని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి, ఎన్.డి.ఏ ప్రభుత్వం నేడు " నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్" ఆర్థిక విధానాన్ని ప్రజామోదం లేకుండా, ప్రజలపై రుద్దుతోందని, ఈ కారణంగా దేశంలోని ప్రజలందరి ఉమ్మడి సంపదను, దేశంలోని సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు "కారు చౌక " గా అమ్ముతున్నారని, నేటి దేశంలో కంచే చేను మేసిన చందంగా మారిందని ఆరోపించారు.. కేంద్ర కార్మిక శాఖ అమలు చేసిన 29 కార్మిక చట్టాల అమలు బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని, నాలుగు కొత్త కోడ్లను తెచ్చిందని, ఇందులో కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, అసంఘటిత వేతన జీవులకు, సంఘం పెట్టుకుంటే హక్కు తిరస్కరించిందని, సమ్మె చేసేందుకు అవకాశం లేకుండా యాజమాన్యాలకు వదిలేసిందని, ఆరోగ్య, ఉద్యోగ రక్షణ బాధ్యతలు నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుకొని, పనిగంటలు పెంచేందుకు చట్టాలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసులు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.చాంద్ బాషా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, చేతి వృత్తిదారుల సమన్వయ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ.వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు దాసరి వెంకటేశు, కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జకరయ్య, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి మోక్షమ్మ, సిఐటియు బద్వేల్ పట్టణ కో. కన్వీనర్ పి.సీ.కొండయ్య, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కే.శివ, వెంకట రమణ, రామయ్య, రవికుమార్, మహేష్, ఎన్.పి.ఆర్.డి నాయకులు మోరా ప్రసాద్, వెంకటేశ్వర్లు, చేతి వృత్తిదారుల సంఘాల నాయకులు సి.సుబ్బరాయుడు, పి.సుబ్బరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రవిచంద్ర, రామసుబ్బయ్య, రమణ, గురయ్యా, బాలయ్య, రాఖి, కెవిపిఎస్ నాయకులు రత్నం, ఆవాజ్ నాయకులు బాబయ్య డివైఎఫ్ఐ నాయకులు అంజి రమణారెడ్డి సుమారు 50 మంది బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

**మెగా శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు**

**చీపుర్లు చేతబట్టి శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్న పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 10 :**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వార్షికోత్సవ తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. మంగళవారం ఉదయం నరసరావుపేట పట్టణంలోని చిత్రాలయ థియేటర్ వద్ద గల ఆజాద్ సెంటర్ నుండి యలమందల బైపాస్ రోడ్డువరకు మెగా శానిటేషన్ డ్రైవ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని చీపుర్లు పట్టుకుని రోడ్లను శుభ్రం చేశారు. ప్రముఖ వైద్యులు స్వయంగా శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొనడం చూసి పట్టణ ప్రజలు ఉత్సాహంగా స్పందించి స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో భాగమయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## కొత్తపల్లి :రైతుల ప్రయోజనార్థం రైతు యాప్ అభివృద్ధి.

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



పంట నమోదు పూర్తి అయిన రైతులు వేలిముద్ర తప్పనిసరి. రైతులు ప్రభుత్వం అందించే వివిధ ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ అప్లికేషన్ ఒక తప్పనిసరి వేదిక. స్మార్ట్ మొబైల్ ఫోన్ కలిగిన రాష్ట్రంలో ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ అప్లికేషన్ ను డౌన్లోడ్ చేసి నమోదు ప్రక్రియను పూర్తి చేయవలసిన అవసరం ఉంది. నమోదుకు మొదటగా౼ూ౼ా×మీా అనే అప్ డౌన్లోడ్ చేసుకొని ఆ తర్వాత రైతు నమోదు అనే ఆప్షన్ తీసుకోవాలి. తదుపరి మీ యొక్క ఆధార్ నంబరు నమోదు చేసి వీ౼ూ×చీ క్రియేట్ చేసుకోవాలి. అలా చేసిన తర్వాత మరియొకసారి మీ ఆధార్ మరియు వీ౼ూ×చీ తో లాగిన్ అయి వ్యవసాయానికి సంబంధించి వివిధ రకాలు సేవలు అందులో అందుబాటులో ఉంటాయి.1. వ్యవసాయ నోటిఫికేషన్లు2. ముందస్తు చీడపీడల సమాచార వివరములు 3. మార్కెట్ పంట ధరలు4. వార్తలు మరియు ప్రకటనలు5. ముఖ్యమైన అధికారుల వివరాలు6. పంట నష్టము7. మీ అభిప్రాయము8. ప్రభుత్వ ప్రయోజనములు ఇలా మొదలగునవి ఈ యొక్క యాప్ నందు సమాచారం అందించబడుతుంది. కావున ఈ యొక్క యాప్ ను స్మార్ట్ మొబైల్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ అప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలియచేసారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ట్రాఫిక్ చలానాకు ఆటో డెబిట్ యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ట్రాఫిక్ చలానాకు ఆటో డెబిట్ యోచనలో రాష్ట్ర ప్రభుత్వం
తెలంగాణలో వాహన రిజిస్ట్రేషన్ సమయంలోనే, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కొత్త విధానం అమల్లోకి వస్తోంది. దీని ప్రకారం, వాహనంపై ట్రాఫిక్ చలాన్ పడితే, నేరుగా బ్యాంకు ఖాతా నుంచే డబ్బులు కట్ అయ్యేలా 'ఆటో డెబిట్' విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రతిపాదనతో వాహనదారుల్లో ఆందోళన నెలకొంది. తమ బ్యాంకు ఖాతాలపై ట్రాఫిక్ పోలీసుల అజమాయిషీ పెరుగుతుందని, వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖ అధికారులు మాత్రం ప్రస్తుతానికి బ్యాంకు ఖాతాలతో ఎలాంటి లింకేజీలు లేవని చెబుతున్నారు.

# అతి ముఖ్యమైన విషయం అందరం తెలుసుకుందాం:

డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ కోహెడ

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్

డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ మాట్లాడుతూ కోరోనరీ ఆర్టరీ కాల్షియం టెస్ట్
చాలా తక్కువ ఖర్చుతో ఎప్పుడో రాబోయే హార్ట్-ఎటాక్ గుండెపోటును ముందే తెలుసుకోవచ్చు..
హృదయ ఆరోగ్యానికి ముందస్తు హెచ్చరిక
కోరోనరీ ఆర్టరీ కాల్షియం టెస్ట్ అనేది గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ఆర్టరీల్లో కాల్షియం పేరుకుపోయిందా లేదా అని తెలుసుకునే ఒక ప్రత్యేక హార్ట్ స్కాన్. ఇది సాధారణంగా ఎక్స్-రే ఆధారిత స్కాన్ ద్వారా తీసిన చిత్రాలతో ప్లాక్ కాల్షియం, కొవ్వు మరియు ఇతర పదార్థాల గడ్డలు ఉన్నాయో లేదో గుర్తిస్తుంది. ఈ ప్లాక్‌లు నెమ్మదిగా పెరుగుతూ గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి.
ఈ పరీక్ష ప్రధానంగా గుండె జబ్బుల ప్రమాదాన్ని ముందుగానే అంచనా వేయడంలో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కుటుంబంలో ముందస్తుగా హార్ట్ డిసీజ్ ఉన్నవారు, హార్ట్ అటాక్ ప్రమాదం స్పష్టంగా తెలియని వారు లేదా మధ్యస్థ ప్రమాదం ఉన్నవారికి ఈ పరీక్ష ఉపయుక్తంగా ఉంటుంది.



స్కాన్ ఫలితం "కాల్షియం స్కోర్" అనే సంఖ్య రూపంలో వస్తుంది. స్కోర్ 0 అయితే గుండె ఆర్టరీల్లో కాల్షియం లేదని, భవిష్యత్తులో హార్ట్ అటాక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని సూచిస్తుంది. కానీ స్కోర్ ఎక్కువగా ఉంటే, ప్లాక్ ఎక్కువగా ఉన్నట్లు భావించి గుండె వ్యాధి ప్రమాదం పెరిగినట్లు అర్థం. ఉదాహరణకు 100–300 మధ్య స్కోర్ ఉంటే మోస్తరు ప్రమాదం, 300 పైగా ఉంటే అధిక ప్రమాదం..ఈ పరీక్ష వైద్యులకు చికిత్స నిర్ణయాల్లో కూడా సహాయపడుతుంది. ఉదాహరణకు స్టాటిన్ మందులు లేదా తక్కువ మోతాదు ఆస్పిరిన్ వంటి నివారణ చర్యలు అవసరమా అనే విషయంలో ఇది మార్గనిర్దేశం చేస్తుంది.
పరీక్ష సాధారణంగా త్వరగా పూర్తవుతుంది మరియు నొప్పి ఉండదు. అయితే ఇది ఎక్స్-రే ఆధారంగా ఉండటంతో కొద్దిపాటి రేడియేషన్‌కు గురికావాల్సి ఉంటుంది, కానీ సాధారణంగా అది సురక్షిత స్థాయిలోనే ఉంటుంది.
మొత్తంగా చూస్తే, కోరోనరీ ఆర్టరీ కాల్షియం టెస్ట్ గుండె వ్యాధులను ముందుగానే గుర్తించి జీవనశైలిలో మార్పులు చేసుకోవడానికి ఒక హెచ్చరికలా పనిచేస్తుంది. అయితే ఈ స్కోర్ ఒక్కటే ఆరోగ్యాన్ని నిర్ణయించదు: ఇతర ప్రమాద కారకాలతో కలిసి వైద్యుల సూచనలను అనుసరించడం అత్యంత ముఖ్యము..డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి మీరు ఓటు వేయండి పదిమందితో వేయించండి.తూడి శారద రెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



ప్రస్తుతం జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రతి ఒక్కరు ఓటు వేసి, మరో 10 మందితో ఓటు వేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సతీమణి శారద రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణంలోని 31వ వార్డులో ఆమె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మి రాధాకృష్ణ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.ఇంటింటి ప్రచారానికి వెళ్లిన శారద రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.నుదటన తిలకం దిద్ది శాలువాలతో సత్కరించి తప్పకుండా హస్తం గుర్తుకే తమ ఓటు వేస్తామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలల ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి మహిళలకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇల్లు.మహిళా పేరున్నే రేషన్ కార్డులు
మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.మహిళలకు వడ్డీ లేని రుణాలు.గ్రామాలలో, మండలలలోజిల్లా కేంద్రంలోనూ మహిళా సమైక్యలకు నూతన భవనాల నిర్మాణాలు.క్యాంటీన్ లో ఏర్పాటు.డీజిల్ బంకులు ఏర్పాటు.పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు తయారీని మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే వనపర్తి పట్టణం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆమె చెప్పారు.రానున్న కాలంలోనూ వనపర్తి అన్ని రంగాలలో ముందు ఉండాలంటే మనం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను తప్పకుండా గెలిపించాలని ఆమె సూచించారు.31 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన విజయలక్ష్మి ని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులోని అన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని శారదా రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆవిర్భవించిన సంఘం పి ఆర్ టీ యూ

ఆత్మకూరు ఉదయం న్యూస్

ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన నాయకులు
ఆత్మకూరు పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన పి ఆర్ టీ యూ, ఫిబ్రవరి 9, 1971 న ఆవిర్భవించింది.నాటి నుంచి నేటి వరకు అనేక +ూ లు సాధించి ఉపాధ్యాయ సంక్షేమం కోసం పాటుపడుతూ, ఉపాధ్యాయ మన్నన పొందిన మేటి సంఘంగా వుందని పి ఆర్ టీ యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష అన్నారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ ప్రస్థానంలో పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉపాధ్యాలతో సమానంగా అన్ని సౌకర్యాలు సాధించామని, 010 సాలరీ, ప్యానెల్ గ్రేడ్ పదోన్నతులు, సెలవులు, జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్లకు డీడీఓ



అధికారాలు, ఎంఈవో, డిప్యూటీ డీఈవో పదోన్నతులు, ఉమ్మడి సర్వీస్ రూల్స్, మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, పిల్లల వయస్సుతో సంబంధం లేకుండా 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్, అప్రెంటిస్ ఉపాధ్యాయులకు 2 నోషనల్ ఇంక్రిమెంట్, 398 స్పెషల్ పే కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్, అప్రెంటిస్ రద్దు, మెరుగైన పిఆర్సి లు, ఇలా అనేక జీవో లు సాధించి అహిర్నసలు ఉపాధ్యాయ సంక్షేమం కోసం పాటుపడుతూ, నేటితో 55 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు.ఈ రోజు పి ఆర్ టీ యూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పరిధిలోని, ఎస్.ఆర్.బీ.సీ. కాలనీలో ఉన్న, మానవత నిలయం వృద్ధాశ్రమంలోని, వృద్ధులకు పండ్లు, ఫలాలు అందించి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇబ్రహీం, పి.నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, ఎస్.వి.రామిరెడ్డి, దామరేకుల రవి , జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.ప్రదీప్ కుమార్, జి.హనుమంతు, కొత్తపల్లి మండల అధ్యక్షుడు సయ్యద్ కలిముల్లా, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, పాములపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.సాంబ శివుడు, పి.హరినాథ్ బాబు, జిల్లా నాయకులు ఖాజా, రఫీక్, శివయ్య మండల కార్యవర్గ సభ్యులు నరేష్, సమ్మద్, అర్షద్. మహబూబ్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో "నకిలీ "ఉద్యోగులు మాఫియా.?

అనంతపురం జిల్లా, ఉదయం న్యూస్




అనంతపురం జిల్లాలో మెడికల్ కాలేజీలో నకిలీ సర్టిఫికెట్స్ ఉద్యోగులు.
పైసలు కొట్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం పట్టు?
ఏకంగా 'ఓ ఐఎఎస్' నే బురిడి కొట్టించి వందల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు.
భారీ స్కాం బయట పడడంతో 'కన్నీరు పెడుతున్న అనంత నిరుద్యోగులు.తెలంగాణ వాసికి నిబంధనలు విరుద్ధంగా ఉద్యోగాలు..నేటికి చక్రం తిప్పుతున్న ఇతర రాష్ట్రాల వ్యక్తులు.మెడికల్ కాలేజీలో పైసలు ఇస్తే ఎవరికైనా ఉద్యోగం?స్కాం బయట పెడితే కేసులు పెడతాం అంటు బెదిరింపులు?
న్యాయస్థానం తీర్పు కూడా దిక్కరించి..అనంత మెడికల్ కాలేజీలో వందల సంఖ్యలో అక్రమ ఉద్యోగ నియామకలు వెలుగులోకి రావడంతో ఉలిక్కి పడ్డ ఉద్యోగస్తులు.

# ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెకు సిద్ధం కండి...

ఆత్మకూరు ఉదయం న్యూస్

సిపిఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆత్మకూరులో బైకు ర్యాలీ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవాలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 12న జరుగుతున్నదని ఈ సమ్మె జయప్రదనికి సిద్ధం కావాలని ఆత్మకూరు సిపిఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.బిసన్న, దూద్ పీరా సీనియర్ నాయకులు ఇస్మాయిల్ లు పిలుపు నిచ్చారు.. మంగళవారం బిసన్న, దూద్ పీరా అధ్యక్షతన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పూలమాలవేసి, అనంతరం ఆత్మకూరు పట్టణంలోని పాత బస్టాండ్, దర్గా మజీద్, పెద్ద బజార్, మీదుగా నంద్యాల టర్నింగ్ నుండి గౌడ్ సెంటర్, బస్టాండ్, తాసిల్దార్ కార్యాలయం మీదుగా సిపిఐ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వ్యతిరేకం గా ఉన్న 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని బ్రిటిష్ నాటి కాలంలో



అనేక పోరాటాల ఫలితంగా త్యాగాలు చేసి సాధించుకున్న 44చట్టలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చడం చట్ట విరుద్ధమని కార్పొరేట్ లకు కార్మికుల శ్రమను ఈ ప్రభుత్వం దోచిపెడుతుందని వారు విమర్శించారు. అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు అందించడంలో పూర్తిగా ప్రభుత్వాలు విఫలం చెందాయాన్నారు.కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం విడాలాన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నాశనం చేస్తున్న నోరు మెదపడం లేదన్నారు.. కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్స్ ను అమల్లోకి తెచ్చిందని కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనే వారి విధానమన్నారు.. కార్మిక వర్గానికి ఇప్పుడు ఉన్న హక్కులను కూడా తొలగించడం లేబర్ కోడ్స్ సారాంశమని ఇప్పటివరకు కార్మిక చట్టాల్లో ఉన్న సారాన్ని పిండి వదిలేసినవే లేబర్ కోడ్స్ అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల డబ్బులు కోట్ల రూపాయలు లేబర్ కోడ్స్ కోసమని ప్రచారం చేస్తుందన్నారు. లేబర్ కోడ్స్ లో ఒకటంటే ఒకటైన కార్మికులకు ఉపయోగపడే అంశం లేదన్నారు. రైతు కౌలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలతో సమన్వయంతో జరుగుతున్నదని దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల నిరసన గళాన్ని విప్పాలని వారు తెలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ సిపిఐ కార్యదర్శి హమ్మద్ హుస్సేన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బికేఎంయు అన్వర్ బాషా, ఏఐటీయూసీ కేజీ రోడ్డు హమాలి యూనియన్ నాయకులు లల్లు, చాంద్ బాషా, అహమద్,షేర్ అల్లి, మూర్తుజావాలి,మున్నా ఖాజా,తదితరులు పాల్గొన్నారు..

# శ్రీశైలం పోతే పుణ్యం: "లాఠీల "దెబ్బలు.?

శ్రీశైలం ప్రతినిధి, ఉదయం న్యూస్



శ్రీశైలం దేవస్థానం
శివ స్వాముల పై లాఠీలతో దాడి చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున భక్తులు ఆగ్రహాం..
శ్రీశైలంలో శివ స్వాముల పై పోలీసుల దాడి.
ఆలయ సిబ్బంది నిర్వహణ లోపంతో శ్రీశైలంలో గందరగోళం.
ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్న భక్తులను గంటల కొద్ది క్యూలో నిలిపివేసిన సిబ్బంది.
సిబ్బంది నిర్వహణ లోపంతో ఒక్కసారిగా దర్శనం కోసం ఎగబడ్డ భక్తులు.
దీంతో భక్తులు, శివస్వాములపై లాఠీలతో విరుచుకుపడ్డ పోలీసులు.

## రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకే ప్రజాదరణ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీనే శ్రీరామరక్ష.

# ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ.

ఉదయం న్యూస్ వనపర్తి.

వేల సంఖ్యలో అశేషంగా తరలివచ్చిన జన వాహిని.
పదివేల మందితో పాలిటెక్నిక్ ముందు కార్నర్ మీటింగ్ ఏర్పాటుముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు.ఎన్నికల పరిశీలకులు మాజీ మంత్రిసాంబని చంద్రశేఖర్.స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, ఙజజ అధ్యక్షులు శివసేనరెడ్డి.
రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి లుబి
రాష్ట్రవ్యాప్తంగా దినం దినం కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజాదరణ లభిస్తుందని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీతోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని వారి పేర్కొన్నారు.
మున్సిపల్ ఎన్నికల ప్రచార ఘట్టం ముగుస్తున్న సందర్భంగా సోమవారం రోజున వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరఫున 33 వార్డుల నుంచి భారీ ర్యాలీని నిర్వహించారు.ఇట్టి ర్యాలీలో వేల సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలుస్తుంది అన్నారు.5 లక్షల రూపాయల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరి.ఉచిత కరెంటు.మహిళలకు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం.మహిళలకు వడ్డీ లేని రుణాలు.మహిళా సంఘాల.భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు.మహిళలకు డీజిల్ బంకులు ఏర్పాటులు.మహిళలకు క్యాంటీన్ లో ఏర్పాటు.పాఠశాల విద్యార్థులకు మహిళా సంఘాలతోనే ఏకరూప దుస్తుల తయారీ.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను



కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తుందని ఆయన అన్నారు.రైతులకు రుణమాఫీ.రైతు భరోసా
సన్న వడ్లకు బోనస్ సబ్సిడీపై రైతులకు స్పింకులర్లు.డ్రిప్పు పైపులు
కల్టివేటర్లుబి
రోటవేటర్లు
ట్రాక్టర్లులాంటి అనేక పనిముట్లను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రాయితీపై అందిస్తుందని వారు చెప్పారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు ఒక్కో రైతుకు లక్ష రూపాయల విలువ గల రాయితీలను ఎత్తేసి కేవలం రైతుబంధు మాత్రమే ఇచ్చారని వారూ విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన.నూతన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు.వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మిస్చార్జులు కాస్మెటిక్ చార్జీల పెంపు లాంటి వాటిని చేపట్టి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు.నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల పండుగ నడుస్తుందని గత పదేళ్ల కాలంలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపనా పోలేదని వారన్నారు.ప్రతి వ్యక్తి చిరునామాకు అవసరమయ్యే రేషన్ కార్డులను సైతం ఏ ఒక్కరికి ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క వ్యక్తికి రేషన్ కార్డు మంజూరు చేసిందని తెలిపారు.అంతేకాకుండా దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ చేపట్టి మూడు పూటలా కడుపునిండా అన్నం పెడుతున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీని అని పేర్కొన్నారు.మరో మూడు సంవత్సరాలు అధికారంలో అటుపై మరో ఐదేళ్లు మొత్తం ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని మోషపూరిత మాటలు నమ్మి ఎవరు కూడా ఇతర పార్టీలకు తమ అమూల్యమైన ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన ప్రతి ఒక్క కౌన్సిలర్ అభ్యర్థిని మీరు అఖండ మెజారిటీతో గెలిపిస్తే పెబ్బేరు పట్టణ అభివృద్ధికి 24 కోట్ల రూపాయలను తీసుకువచ్చి ప్రతి గల్లీ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు
రానున్న రోజుల్లో పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ గా మారుస్తామని అదేవిధంగా ఆసియా ఖండంలోనే పేరుగాంచిన పెబ్బేరు సంతను తిరిగి పొందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు అష్టం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు.కార్యక్రమంలో 33 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు పెద్దలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశైలం పాదయాత్రికులకు మాంద్ర.శివానందరెడ్డి సేవాదళ్ భావన రాము ఊ టీమ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

ఆత్మకూరు ఉదయం న్యూస్



పాములపాడు:- పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు నేషనల్ హైవే రహదారి పక్కన జంబూల్లమ్మ దేవాలయం దగ్గర శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులు, భక్తులకు మాంద్ర.శివానందరెడ్డి సేవాదళ్ భావన రాము టీమ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులుగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇది రెండో సంవత్సరం కూడా శివ స్వాముల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు భావన వినోద్ కుమార్, మిట్టకందాల సీనియర్ నాయకులు సంజన్న, నియాజ్, రామకృష్ణ, బూత్ 206 ఇంచార్జి నాగ శ్రీనివాసులు, తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఈనెల 13న మోటకట్లలో కేన్సర్ వైద్య శిబిరం

**రాయచోటి ఫిబ్రవరి 10: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలోని మోటకట్ల శివాలయం ఆవరణంలో ఈ నెల 13న క్యాన్సర్ వైద్యుత్ చికిత్సబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ సిటీ డైరెక్టర్ పలవలి రామచంద్రారెడ్డి తెలిపారు ..మోటకట్లకు పింక్ బస్ చేరుకుంటుందని చెప్పారు.మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.సీనియర్ గైనకాలజిస్ట్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో కూడి స్విమ్స్ వైద్య బృందంతో 'పింక్ బస్' శుక్రవారం, 13-02-2026 న ఉదయం 8.30 గంటలకు మోటకట్ల గ్రామానికి చేరుకోనుంది.ఈ వైద్య బృందంలో సీనియర్ గైనకాలజిస్ట్, డెంటిస్ట్, రేడియాలజిస్ట్ మరియు నర్సింగ్ సిబ్బంది ఉంటారు.చేపట్టవలసిన ఏర్పాట్లు ఈ విధంగా ఉంటాయి:1. మొదటి కౌంటర్:స్థానిక ఏఎన్ఎంలు విధులు నిర్వహించాలి. రోగుల రక్తపోట బిపి రక్తంలో చక్కెర స్థాయి (షుగర్) పరీక్షించబడుతుంది. ప్రతి రోగికి ఓపీ స్లిప్ జారీ చేయబడుతుంది. అందులో పేరు, వయస్సు, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, అలాగే ద్రీ, షుగర్ వివరాలు నమోదు చేయబడతాయి.2. రెండవ కౌంటర స్విమ్స్ రిజిస్ట్రేషన్ విభాగం సిబ్బంది విధులు నిర్వహించాలి. రోగుల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేసి, ప్రతి రోగికి యు హెచ్ డి నంబర్ సృష్టించబడుతుంది.3. మూడవ కౌంటర్:
సీనియర్ డెంటల్ వైద్యురాలు విధులు నిర్వహించాలి. రోగులకు నోటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయి.4. నాలుగవ కౌంటర్:
సీనియర్ గైనకాలజిస్ట్ విధులు నిర్వహించి, రోగులను పరిశీలించి, వారి సమస్యలను విని, అవసరమైన వైద్య సలహాలు అందిస్తారు.పింక్ బస్‌లో నిర్వహించబడే పరీక్షలు:1. పాప్ స్మియర్ పరీక్ష2. మామోగ్రామ్ స్కానింగ్ చేసి రేడియాలజిస్ట్ పరిశీలిస్తారు.

# తిరుమల లడ్డు -- హిందువుల మనోభావాలతో చంద్రబాబు నీచపు రాజకీయం వైస్సార్సీపీ ఎమ్మిగనూరు ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో టీటీడీ బోర్డు తిరస్కరించిన బోలే బాబా డైరీకి సంబంధించిన కల్తీ నెయ్యి ట్యాంకర్లు మళ్లీ దొడ్డి దారిన తిరుమల ఎలా చేరుకున్నాయి..?
అప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం ఎవరిది..? తిరుమల పవిత్రతను రాజకీయ స్వార్థం కోసం, వ్యక్తిగత కోపంతో దెబ్బతీయడం ఏ నాయకుడికైనా తగదు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి మీద ఉన్న రాజకీయ కక్షతో హిందూ ధర్మ పవిత్రతను ప్రశ్నార్థకంగా చేయడం చంద్రబాబు గారి స్థాయికి తగని చర్య అని ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు తీవ్రంగా విమర్శించారు.ఒకప్పుడు జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఫిష్ ఆయిల్ అంటూ...ఇప్పుడు బాత్రూం ఫినాయిల్ అంటూ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం,
ఏదో పేపర్లో వచ్చింది అని ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడటం హిందువుల మనోభావాలతో ఆటలాడడమేనని మండిపడ్డారు.నిజంగా కల్తీ జరిగి ఉంటే ప్రధాని గారు, కేంద్ర బీజేపీ, దేశంలోని హిందూ ధర్మ సంఘాల పెద్దలు ఎందుకు స్పందించడం లేదు..?ఒక్క టీడీపీ, పవన్ కళ్యాణ్ లాంటి వారు మాత్రమే రాజకీయ స్వార్థం కోసం ఈ అంశాన్ని వాడుకుంటున్నారని ఆరోపించారు.హిందువుల మనోభావాలతో రాజకీయం చేయడం మీ వయసుకు, మీ అనుభవానికి తగదని చంద్రబాబు గారికి హితవు పలికారు.ఈ కార్యక్రమం లో బనవాసి బసిరెడ్డి, గెడ్డం నారాయణ రెడ్డి, బుట్టా రంగయ్య, షబ్బీర్ అహ్మద్, రాఘవ రెడ్డి, రంగన్న, మెకానిక్ బాషా తదితరులు

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భారీ పోలీసు భద్రత జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి**




1000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భారీ బందోబస్తు పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి రక్షణ 163 దీచీూా అమలు అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ ప్రశాంత ఎన్నికల కోసం రాత్రింబవళు విధుల్లో పోలీసులు "నేర ప్రవృత్తులకు అవకాశం ఇవ్వం - 432 మందిపై సత్ప్రవర్తన బైండోవర్‌వనపర్తి జిల్లాలోని 5- మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్యంత పటిష్టమైన భద్రత ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు. వనపర్తి పిబ్రవరి-10: అదనపు ఎస్పీ, డిస్పీలు ప్రత్యేక పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛయుత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఆయా మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుంది ఆమె అన్నారు. 5-మున్సిపాలిటీలలో 80-వార్డులకు గానూ 191-కేంద్రాలు, జరుగనున్నాయని అన్నారు. ఇందులో 67-సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ గుర్తించి ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 దీచీూా (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజు ఎన్నికల సరళి కై జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ పెట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయి, శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాటితో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయొద్దని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినా, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, 123 కేసులు నమోదు చేసి, 432- మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అక్రమ రావాణాపై జిల్లాలో విలువైన 425 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

# ఎన్నికలంటే.... డబ్బునోళ్ల దందా !

ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థలదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లళెం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు.

# రాజకీయ నేపథ్యం,సేవాతత్పరత కలిగిన నాయకుడు శ్రీకర్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



శ్రీకర్ కు మద్దతుగా జిల్లా మీడియా కన్వీనర్ విస్తృత ప్రచారం.మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాజకీయాలలో యువతను ప్రోత్సహించాలని 23వార్డులో శ్రీకర్ గౌడ్ కి టికెట్ కేటాయించడం జరిగిందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. పలుస.రమేష్ గౌడ్ నిస్వార్థ,నీతి,నిజాయితీ,మచ్చలేని నాయకులుగా పేరు తెచ్చుకున్నారని ఆయన కుమారుడు కూడా రాజకీయాల పట్ల ఆసక్తి కలిగి ఎన్నో ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని 23వార్డు అభివృద్ధి చెందాలంటే నిరంజన్ రెడ్డి ఆశీర్వాదం ఉన్న శ్రీకర్ గౌడ్ ను గెలిపించాలని నందిమల్ల.అశోక్ పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి మహిళలకు,,యువకులకు శ్రీకర్ గౌడ్ ను పరిచయం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమములో పలుస.రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,ఎంట్ల.శ్రీను,పెంటయ్య ,జయరాములు,అనిపాటి.రాము తదితరులు పాల్గొన్నారు.

# గార్లదిన్నె గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ పై తూతూ మంత్రంగా విచారణ చేసిన డిప్యూటీ ఎంపీడీవో




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు మండలం పెసల దీన్నే పంచాయతీ గార్లదిన్నె గ్రామంలో గ్రామ సమస్యలు తీర్చలేదని పంచాయతీ సెక్రెటరీ పైన పి జి ఆర్ ఎస్ లో కంప్లైంట్ పెట్టడం జరిగింది విచారణకు సంబంధించి విచారణ అధికారిగా డిప్యూటీ ఎంపీడీవోని వేయడం జరిగింది ఈరోజు డిప్యూటీ ఎంపీడీవో గార్లదిన్నె గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు పర్యవేక్షణ చేయకుండానే తూతూ మంత్రంగా విచారణ చేయడం జరిగింది ఈ సందర్భంగా గార్లదిన్నె గ్రామస్తులు రఘునాథ్ దావీదు సుధాకర్ దేవపుత్ర మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె పంచాయతీ గార్లదిన్నె గ్రామంలో సమస్యలు పట్టించుకోనటువంటి పంచాయతీ సెక్రెటరీ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు వచ్చినటువంటి విచారణ అధికారి డిప్యూటీ ఎంపీడీవో గ్రామస్తులుగా ప్రశ్నించగా మా గ్రామానికి గత మూడు నెలల నుండి డ్రైనేజీ కాలువల సమస్య ఉంది పది రోజుల మా గ్రామానికి కనీసం త్రాగునీరు కూడా లేనటువంటి పరిస్థితి వివిధ సమస్యల పైన పంచాయతీ సెక్రెటరీ ని ప్రశ్నిస్తే మాపైనే బెదిరింపులకు పాల్పడడం జరుగుతుంది అని ఆమెకు విన్నవించుకోగా ఆమె వాటిని కలియ బుచ్చి విచారణ చేయాల్సినటువంటి పంచాయతీ సెక్రెటరీ ని వదిలిపెట్టి తూతూ మంత్రంగా గ్రామస్తులతో మాట్లాడి పంచాయతీ సెక్రెటరీ కె వత్తాసు పలకడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో పనులను మేము ప్రశ్నించడం తప్ప అని వారు అన్నారు ఇకనైనా పై అధికారులు దీనిపైన స్పందించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను పరిశీలించి సమగ్ర విచారణ జరిపి పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరేష్ అనిల్ మనోహర్ ప్రసంగి తదితరులు పాల్గొన్నారు

# జాబ్ క్యాలెండర్ ,నిరుద్యోగ భృతి అంశాలపై అసెంబ్లీలో చర్చించాలి... ఎన్ ఎస్ యు ఐ




నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**

ప్రతినిధి ఎమ్మిగనూరు పట్టణంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన ప్రతి ఎటా జాబ్ క్యాలెండర్ మరియు నిరుద్యోగులకు ?3,000 నిరుద్యోగ భృతి అంశంపై చర్చించి వీటి అమలకు క్యాబినెట్ , రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని , ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు 3000 రూపాయలు నెలకు నిరుద్యోగ భృతి అమలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక పూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు
ఎదుర్కొంటున్న రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ మెడికల్ కాలేజీ కరణ రద్దుకు నిర్ణయం తీసుకోవాలని, సంక్షేమ వసతి గృహాలకు కొత్త భవనాలు నిర్మించలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మోడల్ స్కూల్ కస్తూర్బా స్కూళ్లలో సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగా మరియు నిరుద్యోగ సమస్యలపై చర్చించి ఈ రంగాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నాయక్,హరికృష్ణ, కళ్యాణ్, వర్ధన్,రాము,తౌసిఫ్,శివ ,రాము పాల్గొన్నారు

# బద్వేల్ లో మూడు ఇళ్లల్లో చోరీలు.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో ఒకేరోజు పట్టపగలు మూడు చోట్ల వరస చోరీలు...9మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో చెన్నంపల్లెలోని వీరయ్య, తిరపతమ్మ రెండు ఇండ్లలో మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సురేంద్రనగర్ లో నివాసమున్న ప్రైవేట్ టీచర్ గోపి ఇంట్లో చోరీ.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంకు సమాచారం...

# 5 రోజులు బ్యాంకులు బంద్...



బ్యాంకుల్లో మీకు ఏదైనా పని ఉందా? కొత్త ఏడాదికి ముందు బ్యాంకుల్లో డిసెంబర్ 31 డెడ్‌లైన్స్ చాలానే ఉన్న సంగతి తెలిసిందే. ఆ పనులు చేసుకోవడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు క్రిస్మస్ పండగ సహా వీకెండ్ నేపథ్యంలో వరుసగా సెలవులు వస్తున్నాయి. అంతటా వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్ ఉండగా.. ఇంకా కొన్ని ప్రాంతాల్లో 5 రోజుల వరకు సెలవులు ఉండటం గమనార్హం. క్రిస్మస్ పండగ ఈ సారి సోమవారం వచ్చింది. దీంతో ఆ రోజు డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేసి ఉంటాయి. ఇక అంతకుముందు డిసెంబర్ 23న నాలుగో శనివారం, డిసెంబర్ 24న ఆదివారంతో కలిపి దేశవ్యాప్తంగా అన్ని చోట్లా వరుసగా 3 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవన్నమాట. ఇది లాంగ్ వీకెండ్ అని చెప్పొచ్చు. అయితే కొన్ని రాష్ట్రాల్లో, కొన్ని ప్రాంతాల్లో చూసుకుంటే క్రిస్మస్ సహా స్థానిక పండగల నేపథ్యంలో 5 రోజుల వరకు బంద్ ఉన్నాయి. మరి ఈ నెలలో బ్యాంకులు ఆఖరి 10 రోజుల్లో ఎప్పుడెప్పుడు మూసివేసి ఉంటాయనే వివరాలు చూద్దాం.

బ్యాంకుల్లో చాలా మందికి ఎప్పుడూ ఏదో ఒక పని ఉంటుంది. డిసెంబర్ నెలతో ఈ సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో చాలా ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకులతో పని ఉంటుంది. అందుకే ఏ రోజు సెలవు ఉంటుందో.. ఏ రోజు బ్యాంకు పని చేస్తుందో తెలుసుకొని దానికి అనుగుణంగా షెడ్యూల్ చేసుకోవాలి. ఇంకా కొన్ని స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటి గడువు కూడా చాలా బ్యాంకుల్లో డిసెంబర్ 31తో ముగుస్తోంది. అందుకే బ్యాంకు సెలవులు ఎప్పుడెప్పుడు ఎక్కడ ఉన్నాయో ఇక్కడ చూడండి.

క్రిస్మస్ బ్యాంక్ సెలవులు.. ఎక్కడ.. ఎలా..

డిసెంబర్ 25 - సోమవారం- దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్. డిసెంబర్ 26- మంగళవారం- క్రిస్మస్ సెలబ్రేషన్స్- మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయల్లో బ్యాంకులు మూసివేసి ఉంటాయి. డిసెంబర్ 27- బుధవారం- క్రిస్మస్ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు బంద్. ఇక డిసెంబర్ 24న ఆదివారం, డిసెంబర్ 23 నాల్గవ శనివారం కాబట్టి.. ఇక్కడ 5 రోజుల వరకు సెలవులు ఉన్నాయని గమనించాలి. సమస్యలు ఎప్పుడు వస్తాయి, వాటి లక్షణాలు ఏంటి? అయితే బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ.. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు పనిచేస్తాయి. ఏటీఎం లు, డిపాజిట్ మెషీన్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఏదైనా కచ్చితంగా బ్యాంకులు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు మాత్రం ఆటంకం కలుగుతుంది. అందుకే.. బ్యాంక్ సెలవుల్ని బట్టి పనుల్ని షెడ్యూల్ చేసుకోవడం ఉత్తమం. ఇక వచ్చే ఏడాది కూడా జనవరి నెలలో బ్యాంకులకు చాలానే సెలవులు ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 1 సహా సంక్రాంతి సెలవులు చాలా చోట్లే ఉంటాయి.

# ఇంకా పెరుగుతూనే ఉందిగా!

క్యాపిటల్ గూడ్స్ కేటగిరీ స్టాక్ తమ ఇన్వెస్టర్లకు అదిరే గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్క షేరుకు 4 షేర్లు బోనస్‌గా అందించనున్నట్లు తెలిపింది. దీంతో ఈ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గత 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతం పెరిగింది. 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే 350 శాతం రిటర్న్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.

దేశంలో మరోసారి కరోనా మహమ్మారి విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ట్రేడింగ్ లో ఒక్కసారిగా కుప్పకూలాయి. ఇవాళ ఒడుదొడుకుల్లో ట్రేడింగ్ అవుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనూ క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలో సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ( కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. గడిచిన 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతానికిపైగా పెరిగింది. అందుకు ప్రధాన కారణం ఈ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రతిపాదించడమే. దీంతో ఈ టవర్ మేకింగ్ కంపెనీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కంపెనీలో ఒక్క షేరు ఉన్న వారికి 4 షేర్లు ఉచితంగా బోనస్‌గా లభిస్తాయి. బుధవారం, డిసెంబర్ 20వ తేదీన జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల ఇష్యూకు ప్రతిపాదన చేసింది. ఒక్క ఈక్విటీ షేరు కలిగి ఉన్న షేర్ హోల్డర్లకు నాలుగు షేర్లు ఉచితంగా అందించనుంది. అయితే అర్హత ఉన్న షేర్ హోల్డర్లకు షేర్లు కేటాయించేందుకు రికార్డు తేదీని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని ఎక్స్ఛేంజీ ఫైలింగ్ లో సెపరేట్ గా తెలియజేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది.



మొత్తంగా 126,28,21,120 ఈక్విటీ షేర్లను బోనస్ షేర్లుగా జారీ చేయాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న కంపెనీ సెక్యూరిటీ ప్రీమియం ఖాతా నుంచి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేస్తారు. సెప్టెంబర్ 30 నాటికి రూ. 38,450.07 లక్షల నిధులు ఉచిత నిల్వలుగా లేదా క్యాపిటలైజేషన్ కోసం అందుబాటులో ఉన్న షేర్ ప్రీమియంగా ఉంది. బోర్డ్ మీటింగ్ తేదీ నుండి 2 నెలలలోపు బోనస్ షేర్లను క్రెడిట్ చేయనుంది.

హైరిటర్న్స్.. గత 3 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ స్టాక్ 408 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. గత ఐదు సంవత్సరాలలో 353 శాతం పెరిగింది. గత సంవత్సరంలో చూసుకుంటే 5.23 శాతం పెరిగింది. 2023 లో ఇప్పటివరకు 9.91 శాతం పెరిగింది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 64.75. 52 వారాల కనిష్ట స్థాయి రూ. 36.25 గా ఉంది. గురువారం ట్రేడింగ్ లో ఈ స్టాక్ 5.78 శాతం పెరిగి రూ. 63.10 వద్ద ట్రేడ్ అవుతోంది. 5 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 5 లక్షల పైన ఉంటుంది. అంటే రూ.4 లక్షలు లాభాలు వచ్చాయి

# 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్..




ఐనాక్స్ ఇండియా ఐపీఓ అదరగొట్టింది. గురువారం రోజున స్టాక్ మార్కెట్లలో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఐపీఓ గరిష్ఠ ధరతో పోలిస్తే ఒక్కో షేరుపై రూ.290 మేర లాభాలు అందించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఐనాక్స్ ఇండియా ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు హై రిటర్న్స్ అందించింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయిన ఐనాక్స్ ఇండియా ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 660తో (అప్పర్ లిమిట్) తో పోలిస్తే ఏకంగా 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 949.65 వద్ద లిస్టింగ్ అయింది. అంటే ఒక్క షేరుపై ఏకంగా రూ.300 మేర లాభాలు వచ్చాయి. అయితే, మార్కెట్లలో కరోనా అనిశ్చితితో మళ్లీ కాస్త వెనక్కి తగ్గింది. ప్రస్తుతం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో 3 శాతం తగ్గి 921 స్థాయి వద్ద కొనసాగుతోంది. అయినప్పటికీ ఇన్వెస్టర్లకు మంచి లాభాలే అందించినట్లవుతుంది. ఐనాక్స్ ఇండియా ఐపీఓ డిసెంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 18 మధ్య సబ్ స్క్రిప్షన్ కు వచ్చింది. ఈ సందర్భంగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది. 61.28 రెట్లు మేర సబ్‌స్క్రిప్షన్ అయింది. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ 147.80 రెట్లతో ముందు వరసలో ఉన్నారు. హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్, రిటైల్ ఇన్వెస్టర్స్ వరుసగా 53.20 రెట్లు, 15.3 రెట్లు సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. ఐనాక్స్ ఇండియా క్రయోజనిక్ ఈక్విప్‌మెంట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇస్రో కోసం ట్రెయిలర్ మౌంటెడ్ హైడ్రోజన్ ట్రాన్స్‌పోర్ట్ ట్యాంక్ తయారు చేసిన తొలి సంస్థగా ఐనాక్స్ ఇండియా నిలిచింది. గత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికంలో ఐనాక్స్ సీవీఓ కంపెనీ బలమైన ఫలితాలను ప్రకటించింది. 17 శాతం నెట్ ప్రాఫిట్ వృద్ధితో రూ.152.7 కోట్లు లాభాలు చూపించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 23.4 శాతం పెరిగి రూ. 966 కోట్లుగా నమోదైంది. ఐపీఓ పరంగా చూసుకుంటే మార్కెట్లలో 75 -80 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అవుతుందని అంచనా వేసినా ప్రస్తుతం మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితులు ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ప్రస్తుతం ప్రాఫిట్ బుకింగ్ సెంటిమెంట్ కనిపిస్తోంది. దీంతో ఈ షేర్లు పడిపోతున్నాయని చెప్పవచ్చు. ఎన్ఎస్ఈలో ఇవాళ్టి ట్రేడింగ్ లో చూస్తే లిస్టింగ్ ప్రైస్ రూ.660గా ఉంది. అలాగే ఇంట్రాడే హై వాల్యూ రూ.979 స్థాయిని తాకింది. ప్రాఫిట్ బుకింగ్స్ తో ఒక స్థాయిలో రూ.855.10 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని మళ్లీ రూ.921 స్థాయికి చేరింది. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది.

# డబ్బు ఆదా చేయొచ్చు!

డిసెంబర్ నెల చివరికి వచ్చేశాం. కొద్ది రోజుల్లోనే 2023 కు బై బై చెప్పేసి 2024 లోకి అడుగుపెట్టనున్నాం. కొత్త ఏడాదిలో తాము చేయాలనుకుంటున్న పనులు , ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకుంటారు చాలా మంది. అలాగే గత సంవత్సరంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలను భావిస్తారు. ఇది ఆర్థిక అంశాల్లో చాలా ముఖ్యమైన అంశం. అందుకే కొత్త ఏడాదిలో ఆర్థిక ప్రణాళిక సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. పెట్టుబడులను సమీక్షించుకుంటూ కొత్త పెట్టుబడులు, ఇతర అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది మొత్తం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. అందుకు కార్యాచరణ మూడు భాగాలుగా ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా తీసుకోవలసిన జాగ్రత్తలు. రెండోది పెట్టుబడి మార్గాల్లో రాబడి సమీక్షించుకోవడం. మూడోది పెట్టుబడి లేదా ఖర్చుల సమతౌల్యం చూసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ జాగ్రత్తల్లో మొదటి ముఖ్యమైన అంశం ఇన్సూరెన్స్. తగినంత జీవిత బీమా, ఆరోగ్య బీమా అనేది కచ్చితంగా ఉండాలి. ఈ విషయంలో ఎలాంటి ఏమరపాటు ఉండకూడదు. చాలా మంది ఇన్సూరెన్స్ భవిష్యత్తులో ఎప్పుడైనా అవసరం అనిపిస్తే తీసుకోవచ్చు లే అని వాయిదా వేస్తూంటారు. ఇది సరైన ఆలోచన కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఏటా పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. అలాగే కొన్ని రకాల వ్యాధులకు బీమా కవరేజ్ వెంటనే అమల్లోకి రాదు. అందువల్ల అవసరాలకు సరిపోయే బీమా వెంటనే తీసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ లో మరొక ముఖ్యమైన విషయం.. జీవిత భాగస్వామికి, ముఖ్యమైన వారికి మన పెట్టుబడి వివరాలపై అవగాహన ఉండాలి. ఏదైనా అనుకోని విపత్తు జరిగితే ముఖ్యమైన వివరాలు సులభంగా అందేలా చూసుకోవాలి.

పెట్టుబడి మార్గాల రాబడి సమీక్ష... పెట్టుబడి మీద రాబడిని అర్థం చేసుకోవడానికి వివిధ కొలమానాలు ఉంటాయి. వాటిలో ముఖ్య మైనవి మొత్తం రాబడి , వార్షిక వృద్ధి, ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్. అన్ని పెట్టుబడి మార్గాలకు ఒకే కొలమానాన్ని వాడలేము. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు మొత్తం రాబడి, వార్షిక ప్రీమియంకు ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, మ్యూచువల్ ఫండ్స్‌కు ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్ అనే కొలమానాలను ఉపయోగించాలి. మార్గంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి చేస్తే అవి ఏడాది దాటిన తర్వాత నుంచిగా గణించాలి.

# కరోనా సోకి బాలికకు మాట పడిపోయింది!



కొవిడ్ వైరస్ సోకి తగ్గినా ఆ తర్వాత అనేక వ్యాధులకు కారణం అవుతుందని ఇప్పటికే ఎన్నోసార్లు రుజువు అయింది. కరోనా అనంతర సమస్యలతో ఏళ్లు గడిచినా ఇప్పటికీ ఎంతో మంది బాధ పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన మానవాళిని మరోసారి భయపెడుతోంది. కరోనా సోకిన ఓ బాలికకు మాట పడిపోవడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. ఎలా జరిగింది. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి ఎలా ఉందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కరోనా మహమ్మారి. 2019 లో తొలిసారి వెలుగులోకి వచ్చిన ఈ వైరస్.. ప్రపంచం మొత్తాన్ని అతలాకుతలం చేసింది. కరోనాకు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనా నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని అనేక ప్రపంచ దేశాలు, సంస్థలు ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పాయి. అయినా ఈ ఆరోపణలను చైనా ఖండిస్తూనే వస్తోంది. మరోవైపు.. కరోనా మహమ్మారి వచ్చి కోలుకున్న తర్వాత కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలు బాధితులను వెంటాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే కొంతమంది కొవిడ్ సోకి చనిపోగా.. మరికొందరు కొవిడ్ అనంతర సమస్యలతో మృతి చెందిన వారు కూడా ఉన్నారు. ఇక కరోనా సోకి తగ్గిన తర్వాత వచ్చే కొన్ని వ్యాధులు దీర్ఘకాలికంగా ఉంటాయని పలు సంఘటనల ద్వారా తెలుస్తోంది. కరోనా సోకిన ఓ 15 ఏళ్ల బాలికకు గొంతు పోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. కొవిడ్ సోకడం వల్ల 15 ఏళ్ల బాలికకు మాట పడిపోయింది. ఈ ఘటన వెలుగు చూడటం స్థానికంగానే కాకుండా యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చేసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్ 2 వైరస్.. మానవుల నాడీ మండలాన్ని దెబ్బ తీస్తుందని చెప్పడానికి ఇదే సంకేతమని మసాచుసెట్స్ కన్ను, చెవి ఆస్పత్రి డాక్టర్లు వెల్లడించారు.

మసాచుసెట్స్‌కు చెందిన ఓ 15 ఏళ్ల బాలికకు గతంలో కొవిడ్ వైరస్ సోకింది. అయితే కొన్ని రోజులపాటు ఇంట్లోనే చికిత్స తీసుకున్నా ఆ బాలికకు వైరస్ తగ్గలేదు. దీంతో 13 వారాల తర్వాత శ్వాస కోశ సమస్యలతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆ బాలికను పరీక్షించిన డాక్టర్లు సంచలన విషయాన్ని కనుగొన్నారు. ఆమెకు వివిధ టెస్టులు నిర్వహించిన డాక్టర్లు ఆ బాలిక స్వరపేటికలో రెండు స్వర తంత్రులూ నిస్తేజమై గొంతు సంబంధ పక్షవాతం వచ్చినట్లు కనుగొన్నారు. ఈ ఘటన డాక్టర్లనే ఆశ్చర్యపరిచింది. దీంతో ఆ బాలిక గొంతుకు డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. గొంతుకు రంధ్రం చేసి ఒక గొట్టాన్ని ఏర్పాటు చేసి ఊపిరి ఆడేటట్లు చేశారు. ఇలా గొంతులో గొట్టం ద్వారా శ్వాస తీసుకోవలసిన పరిస్థితి 13 నెలలపాటు కొనసాగిందని డాక్టర్లు వెల్లడించారు.

# మనదే తప్పు



పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఇక మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తుండగా.. మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఎన్నికల శంఖారావాన్ని మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంపై నవాజ్ షరీఫ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇమ్రాన్ సర్కార్ అనుసరించిన విధానాల కారణంగానే ప్రస్తుతం ప్రపంచ దేశాలు, సంస్థల ముందు పాకిస్థాన్ అడుక్కుతింటోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆర్థిక సంక్షోభంతో దాయాది దేశం పాకిస్థాన్ పతనం అంచున నిలిచింది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో అడుక్కుతినే పరిస్థితికి వచ్చింది. అప్పు కోసం ప్రపంచ దేశాలను, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ - ఐఎంఎఫ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఇక పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. అయితే ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు పాక్ ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులను పెంచేసింది. విద్యుత్, గ్యాస్, ఇంధన ధరలను భారీగా పెంచింది. ఇక గత కొన్ని సంవత్సరాలుగా లండన్ వెళ్లిన పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్.. ఎన్నికల వేళ మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ క్రమంలోనే తోషఖానా కేసులో దోషిగా తేలి మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం అనుభవిస్తుండటం తో ఎన్నికల ప్రచారంలో నవాజ్ షరీఫ్ దూసుకెళ్తున్నారు. మరోసారి పాక్ ప్రధాని పదవిని దక్కించుకోవాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌ను ఉద్దేశించి నవాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభానికి భారత్, అమెరికా కారణం కాదని.. పాకిస్థాన్ ప్రభుత్వమే కారణమని తెలిపారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ నవాజ్ షరీఫ్ ఈ వాఖ్యలు చేశారు. గతంలో 1993, 1999, 2017 లో పాకిస్థాన్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పనిచేశారు. ప్రస్తుతం మరోసారి ప్రధాని కావాలని ఎన్నికల బరిలోకి దిగారు. ఇవాళ పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితికి భారత్, అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ కారణం కాదని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి పాక్‌ను పాకిస్థాన్ తగలబెట్టుకుందని తెలిపారు. 2018 లో పాక్ సైన్యం రిగ్గించే చేయడం ద్వారా పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం వల్లే పాకిస్థాన్ ప్రజలకు కష్టాలు వచ్చాయని.. అదే ఆర్థిక పతనానికి కారణం అయిందని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఇక పాక్ సైన్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినప్పటికీ చట్టబద్ధత కల్పిస్తారని పాకిస్థాన్ న్యాయవ్యవస్థ పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరోవైపు.. భారత్‌తో తాను మెరుగైన సంబంధాలను మెరుగుపరుచు కోవాలని అనుకున్నట్లు.. ఇటీవల నవాజ్ షరీఫ్ తెలిపారు. 1999 కార్గిల్ యుద్ధం తనకు తెలియకుండా జరిగిందని నవాజ్ వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్యే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. తాను పాక్ ప్రధానిగా ఉన్న హయాంలోనే ఇద్దరు భారత ప్రధానులు అటల్ బిహారీ వాజ్‌పేయ్, నరేంద్ర మోదీలు పాకిస్తాన్ సందర్శించిన విషయాన్ని నవాజ్ షరీఫ్ ఇటీవల గుర్తు చేశారు.

# వీసాల రెన్యూవల్ ఇక నుంచి అమెరికాలోనే!

హెచ్1 బీ వీసాదారులకు అమెరికా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం.. వీసాదారులు తమ స్వదేశానికో లేక విదేశాలకో వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. వివిధ దేశాల నుంచి అమెరికాలో పని చేసేందుకు వెళ్లిన వారు హెచ్? 1బీ వీసాలతో అక్కడ నివసిస్తారు. అయితే ఈ హెచ్ 1 బీ వీసాలు 3 ఏళ్ల కాలవ్యవధికి అందిస్తారు. ఆ 3 ఏళ్ల తర్వాత వాటిని మళ్లీ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసుకునేందుకు ఇప్పటివరకు వీసాదారులు చాలా కష్టాలు పడాల్సి వచ్చేది. ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం వారి స్వదేశానికో లేక ఇతర విదేశాలకో వెళ్లి రెన్యూవల్ చేసుకునే వారు. అయితే ఇక నుంచి అలాంటి ప్రక్రియకు చెక్ పెడుతున్నట్లు అమెరికా తెలిపింది. అమెరికాలో పనిచేస్తున్న హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలోనే వాటిని రెన్యూవల్ చేసుకునేలా కొత్త నిర్ణయాన్ని ప్రకటించింది.

ఇక నుంచి హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనల్లో తాజాగా మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా 20 వేల హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే వచ్చే ఏడాది జనవరిలో ఈ ప్రక్రియను అమలులోకి తీసుకు వచ్చేందుకు అమెరికా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్కు సంబంధించి ప్రస్తుతానికి విధివిధానాలపై ఎలాంటి స్పష్టత లేదని బ్లూమ్ బర్గ్ లా వెల్లడించింది. ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని పేర్కొంది. అయితే ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ ప్రక్రియకు సంబంధించి వైట్ హౌస్ అధికారులు తాజాగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలోనే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం వీసాదారులు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని సూచించారు. భారత్‌లో హెచ్ 1బీ వీసాల కోసం చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారని.. వాటి కోసం భారతీయులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని.. ఈ నవంబరులో అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి జూలీ స్టఫ్ట్ పేర్కొన్నారు. భారతీయులకు త్వరగా వీసాలు పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పైలట్ కార్యక్రమంతో భారతీయులే ఎక్కువగా లబ్ధిపొందు తారని అమెరికా అధికారులు వివరించారు. గతంలో వీసా రెన్యూవల్ చేసుకునేందుకు హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. సాధారణంగా ఈ హెచ్ 1 బీ వీసాల గడువు మూడేళ్లు ఉంటుంది. దాన్ని మరో మూడేళ్లు పొడిగించుకోవడానికి హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా నుంచి స్వదేశం తిరిగిరావడమో లేక మరేదైనా దేశానికి వెళ్లి రెన్యూవల్ చేసుకోవడమే చేసుకోవాల్సి ఉండేది. గత జూన్ నెలలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించినపుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా హామీ ఇచ్చింది. దానిలో భాగంగానే తాజాగా ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

# సోదరుడికి కిడ్నీ దానం చేసిన మహిళ..

ఆపదలో ఉన్న తన సోదరుడిని కాపాడటమే ఆ మహిళ చేసిన అతి పెద్ద తప్పు అయింది. కిడ్నీ పాడై అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్న తన సోదరుడికి కిడ్నీ ఇచ్చి ఆదుకుంది అతని సోదరి. అయితే ఇదే ఆమె కాపురాన్ని కూల్చింది. తన సోదరుడికి కిడ్నీ ఇచ్చినట్లు చెప్పడంతో ఆ మహిళ భర్త విడాకులు ఇచ్చేశాడు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తన భర్త వాట్సాప్‌లోనే ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని బైరియాహిలో ఓ మహిళ నివసిస్తోంది. ఆ మహిళ సోదరుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడైంది. అయితే ఆ వ్యక్తికి వెంటనే కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్లు సూచించారు. ఆ వ్యక్తికి కిడ్నీ కొనేంత ఆర్థిక స్థోమత లేదు. పైగా కిడ్నీ ఇచ్చేవారు కూడా ఎవరూ దొరకలేదు. దీంతో ఆ బాధితుడి సోదరి తన కిడ్నీని ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. సోదరుడి బాధలు చూడలేక తన కిడ్నీ దానం చేయాలని నిర్ణయించుకుంది. దీంతో డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. ఆ మహిళ కిడ్నీని తీసి.. ఆమె సోదరుడికి విజయవంతంగా అమర్చారు. సక్సెస్‌ఫుల్‌గా ఆపరేషన్ పూర్తి కాగా.. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్ తర్వాతే అసలు ఘటన జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరుడికి కిడ్నీ దానం చేసినట్లు ఆ మహిళ.. సౌదీ అరేబియాలో పని చేస్తున్న తన భర్తకు వెల్లడించింది. ఆ విషయం విన్న మహిళ భర్త తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఫోన్‌లోనే తన భార్యను దూషించాడు. అనంతరం ఆ వ్యక్తి అంతటితో ఆగకుండా ఏకంగా వాట్సాప్ ద్వారా ఆ మహిళకు ట్రిపుల్ తలాక్ చెప్తూ విడాకులు ఇచ్చేశాడు. ఆ వ్యక్తి ప్రశంసించడం పోయి తిట్టడంతో ఆ మహిళ షాక్ అయింది. తనకు తన భర్త సౌదీ అరేబియా నుంచి వాట్సాప్‌లో ట్రిపుల్ తలాక్ చెప్పడంతో సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





## మానసిక స్థితికి అద్దంపడుతూ రూపొందించిన సినిమా ఇది.

శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమాపై మిక్స్డ్ టాక్ వినిపిస్తోంది. నేటి యువత వింత పోకడలను, వారి మానసిక స్థితికి అద్దంపడుతూ రూపొందించిన సినిమా ఇది. సినిమాల్లో ఏది ఎంత వరకు చూపించాలి.. ఏది చూపించాలి?..ఎలాంటి హద్దుల్ని పాటించాలి.. హింసాత్మక సీన్‌లు ఎంత వరకు చూపించాలి వంటి రిస్ట్రిక్షన్స్ ఉండేవి..వాటిని ప్రేక్షకులు కూడా పాటించేవారు. కానీ ఇప్పుడు తరం మారింది..పద్దతులూ మారిపోతున్నాయి. ఏది చూపించకూడదో దాన్నే ఇప్పుడు ప్రధానంగా వెండితెరలపై చూపించే సంస్కృతి మొదలైంది. ఇలాంటివి చూడటానికి ప్రేక్షకులు కూడా ఇష్టపడుతుండటంతో దర్శకులు అలాంటి వాటిపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. అయితే ఇప్పుడు -యుఫోరియా- మూవీ విషయంలో మాత్రం ఆ హద్దులు మరింతగా చెరిపేసినట్టుగా తెలుస్తోంది. అదే ఇప్పుడు సినిమా చూసిన వారందరినీ అత్యంత దారుణమైన ఫీల్‌ని కలిగించి షాక్‌కు గురి చేస్తోంది. వివరాల్లోకి వెళితే...వెండితెరపై భారీ సెట్‌ల దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గుణశేఖర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి తన పంథాకు పూర్తి భిన్నంగా తెరకెక్కించిన మూవీ -యుఫోరియా-. భూమిక, సారా అర్జున్, విఘ్నేష్ గవిరెడ్డి ప్రధాన పాత్రల్లో నటించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పబ్‌లో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా దీన్నిరూపొందించారు శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమాపై మిక్స్డ్ టాక్ వినిపిస్తోంది. నేటి యువత వింత పోకడలను, వారి మానసిక స్థితికి అద్దంపడుతూ రూపొందించిన సినిమా ఇది. జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతి అత్యాచారానికి గురి కావడం..దీని వెనుక ప్రముఖుల కుమారులు ఉండటం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇదే అంశానికి మరిన్ని యదార్థ సంఘటనలని జోడించి పక్కా క్రైమ్ థ్రిల్లర్ స్టోరీగా -యుఫోరియా-ను దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కించారు. సినిమాలోని చాలా వరకు సన్నివేశాలు యూత్‌తో పాటు తల్లదండ్రులకు కనువిప్పు కలిగించే విధంగా ఉన్నాయి. సభ్య సమాజంలో నేటి యువత వింత పోకడలు పోతే ఒళ్లు మరిచి చేస్తున్న అకృత్యాలు మానవాళి మనుగడనే ప్రశ్నిస్తున్నాయి. సినిమాలో తల్లీ కొడుకుల మధ్య ఉన్న సంఘర్షణని ప్రధానంగా చూపించారు. ఇందులో హద్దులు దాటి ప్రవర్తించే తనయుడికి తల్లిగా భూమిక నటించింది. ఓ సన్నివేశం సభ్య సమాజాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేస్తోంది.డ్రగ్స్ సేవించిన మత్తులో ఉన్న యువకుడు, ఆ మత్తులో భూమిక తన తల్లి అని తెలిసినా తనకు లిప్ లాక్ ఇవ్వడానికి ప్రయత్నించడం ఒళ్లు గగుర్పాటుకు గురయ్యేలా ఉంది. సినిమాలో ఇది అత్యంత హేయకరమైన, అత్యంత దారుణమైన సన్నివేశం. సినిమా ద్వితీయార్థంలో వచ్చే ఈ సీన్ ప్రేక్షకుల్నితీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. పైశాచికత్వం పెరిగిపోయిన నేటి సమాజంలో ఇలాంటి సంఘటనలు నిజజీవితంలో జరుగుతున్నాయని వింటున్నా కానీ తెరపై చూడటం అంటే ప్రేక్షకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

## జీ5 వేదికగా ఓటిటిలోకి




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ం గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

## సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం




డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం

## 'సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని'




ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి

శివాజీ - లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.

## పవన్ అభిమానులకు డబుల్ ధమాకా

వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ

పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ -సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానిక ి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



## జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ



అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.



## హైదరాబాద్‌లో దోమల బాధ

సెటైరికల్‌గా కార్తికేయ వీడియో విడుదల

హైదరాబాద్ నగరంలో దోమల ఉధృతి ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో ఇదే విషయాన్ని సెటైరికల్‌గా తెలియజేశాడు రాజమౌళి తనయుడు ఎస్-ఎస్ కార్తీకేయ. ప్రస్తుతం కార్తీకేయ ఒక సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. అర్ధరాత్రి జరుగుతున్న ఈ షూటింగ్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో యూనిట్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను వ్యంగ్యంగా చూపిస్తూ కార్తీకేయ ఒక వీడియోను చిత్రీకరించారు. షూటింగ్ లైట్ల వెలుతురులో దోమలు గుంపులు గుంపులుగా తిరుగుతున్న దృశ్యాలను ఆయన కెమెరాలో బంధించారు. 'హైదరాబాద్ దోమలు మామూలుగా లేవు.. షూటింగ్ చేయడం కూడా కష్టమైపోతోంది' అనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ఈ వీడియో చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. రాజమౌళి గారి సినిమాలో గ్రాఫిక్స్ లాగా ఈ దోమలు ఏంటి ఇంత భయంకరంగా ఉన్నాయి?' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు హైదరాబాద్ మున్సిపల్ అధికారులను, ప్రభుత్వాని ట్యాగ్ చేస్తున్నారు. కార్తీకేయ పోస్ట్ చేసిన ఈ వీడియో గంటల వ్యవధిలోనే వైరల్‌గా మారింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.